# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 330 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.29.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్థప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## మంత్రి లోకేష్ ని అభినందించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 28**

గుంటూరులో బ్రెయిన్ డెడ్ అయిన అమ్మాయి గుండెను తరలించి తిరుపతిలో మరొక రోగికి అమర్చేందుకు సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం, గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేష్ ఎందరికో స్ఫూర్తిదాయకం0ఇలా ఒక్క మేసేజ్ తో వేగంగా స్పందించి ఒకరి అవయవదానం, మరొకరికి ప్రాణదానం కలిగేలా చేసిన లోకేష్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు

## భారత్ కీలక నిర్ణయం..భూకంప బాధితులకు హెల్ప్‌లైన్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: మయన్మార్, బ్యాంకాక్ లో శుక్రవారం భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ భూకంపం నేపథ్యంలో, అక్కడి భారతీయ పౌరులకు సహాయం అందించేందుకు భారత కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది. ఈ సేవలు మయన్మార్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఉంచింది. భూకంపం వల్ల ఏర్పడిన అత్యవసర పరిస్థితుల్లో భారతీయులు తమ భద్రత, సహాయం కోసం ఈ హెల్ప్‌లైన్ నంబర్‌లను సంప్రదించవచ్చునని పేర్కొంది. హెల్ప్‌లైన్ వివరాలు : హెల్ప్‌లైన్ నంబర్ ०95-9255412602. కాన్సులర్ సేవల కోసం cons.yangon@mea.gov.in అలాగే మయన్మార్, బ్యాంకాక్ లో చిక్కుకున్న భారతీయులు ఎవరైనా భారత ఎంబసీని నేరుగా సంప్రదించవచ్చని తెలియజేసింది.

## పండక్కి ముందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 28**

డీఏ పెంపు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. డియర్‌నెస్ అలవెన్సును ( డి ఏ) 2 శాతం మేర పెంచుతూ కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. డీఏ సవరణ తర్వాత డీఏ మొత్తం బేసిక్ శాలరీలో 53 శాతం నుంచి 55 శాతానికి పెరగనుంది. దీంతో ఆ మేర ఉద్యోగుల వేతనం పెరగనుంది. డీఏ పెంపుతో లక్షలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుంది. చివరగా గతేడాది జులైలో డీఏను 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ అందజేస్తారు.


## యాంకర్ విష్ణుప్రియకు హైకోర్టు షాక్?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 28**

బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణు ప్రియ తనపై నమోదైన రెండు ఎఫ్ఐఆర్ లను కొట్టి వేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన ఆమెకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది, మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందు కు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాల ని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లా లని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియా పూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారి స్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నా రు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో దర్యాప్తు వేగవంతం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 2 8**

పాస్టర్ ప్రవీణ్ అనుమానస్పద మృతిపై దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతుంది. ప్రవీణ్ మృతి కేసు. ప్రమాదమా? పన్నాగమా? అనే మిస్టరీ మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ప్రమాదానికి 12సెకండ్ల ముందు ఏం జరిగింది? ఆ సమయంలో సి సికెమెరాల్లో రికార్డయిన విజువల్స్ ఆధారంగా జరిగిన పరిణామాలపై పోలీసుల దృష్టి పెట్టారు. మరో రెండు రోజుల్లో పోస్టుమార్టం నివేదిక వస్తే పాస్టర్ మృతిపై స్పష్టత రానుంది.

## వీసాల కష్టాలు షురూ !

న్యూఢిల్లీ : భారత్ తమకు మిత్రదేశం అని పేర్కొంటూనే అమెరికా ఆంక్షల కొరడా ఝులిపిస్తోంది. వీసాలనూ తెగ్గోస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఆటో, ఇంధన, ఐటి తదితర రంగాల్లో ఇప్పటికే టారీఫ్‌లు విధిస్తూ వచ్చిన ట్రంప్ సర్కార్.. ఇప్పుడు భారతీయ విద్యార్థలకు జారీ చేసే వీసాలనూ భారీగా కుదిస్తోంది. నకిలీ డాక్యుమెంట్లు, మోసాలను సాకుగా చూపుతూ పెద్ద మొత్తంలో వీసాల ఇంటర్వ్యూలను సైతం రద్దు చేస్తోంది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం గురువారం ఒక ప్రకటన చేసింది. మోసపూరిత విధానాలను, చర్యలను ఎదుర్కొంటామని,ఇలాంటి అవినీతి, మోసాలను సహించబోమని పేర్కొంది.

## పది ఏండ్లు అధికారంలో ఉండి చేయలేనివి పది నెలల్లో మేము చేశాంసీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 28**

తాము అధికారంలోకి వచ్చాక రైతు భరోసా పథకం కింద రూ.12 వేల కోట్లు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో వెల్లడించారు. 'ఏక మొత్తం లో రూ. లక్ష రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చింది. కానీ ఎన్నికల య్యాక రుణమాఫీకి ఐదేళ్లు పట్టింది. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు చేయలేదు. పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు రూ.16,908 కోట్లు రుణమాఫీ చేశారు. కానీ మేం 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్లు.. రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశాం.' అని సీఎం చెప్పారు. వాళ్లు వరి పండించి రూ.4500కు అమ్ముకున్నారని, పేద రైతులకు మాత్రం వరేస్తే ఉరే అని ప్రచారం చేశారని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం వరి వేయమని చెప్పి, బోనస్ కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. ఉచిత కరెంట్ కనిపెట్టిందే కాంగ్రెస్ అని, మీరు పదేళ్లు చేయలేని పనులు పది నెలల్లో చేసి చూపామని కళ్లల్లో నిప్పులు పోసు కుంటున్నారని రేవంత్ మండిపడ్డారు. కాళేశ్వరం లో భారీ అవినీతి బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కమీషన్ల కోసమే ప్రాజెక్టుల ను రీడిజైనింగ్ చేశారని రేవంత్ ఆరోపించారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారన్నారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారన్న రేవంత్... కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని సభలో వెల్లడించారు. ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పిం చారని రేవంత్ విమర్శించా రు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారని అన్నారు. భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ వేద్దామా? అని రేవంత్ సవాల్ విసిరారు. విమర్శలు చేయడమే పనైంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుంటే, విపక్షాలు విమర్శించడమే తమ పని అయ్యిందని మండిపడ్డారు. "నన్ను మెచ్చుకోవడం ఇష్టం లేకపోతే కనీసం ప్రభుత్వాన్ని అయినా అభినందించండి. అలా చేస్తే మరింత ఉత్సాహంగా పని చేస్తాం," అని అన్నారు

## 6,729 ఉద్యోగాలు తొలగిస్తూ ఉత్తర్వులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 28**

తెలంగాణలోని రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పదవీ విరమణ పొందాకకూడా కాంట్రాక్టు పద్దతిలో కీలక పదవుల్లో కొనసాగుతున్న వారిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 6,729 మందిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తొలగించిన జాబితాలో మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, యాదగిరి గుట్ట ఆలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ (వైటీడీఏ) వైస్ చైర్మన్ జి.కిషన్ రావుతోపాటు కన్సల్టెంట్ ఇంజినీరు బీఎల్ఎన్ రెడ్డికూడా ఉన్నారు. పది మంది ట్రాన్స్ కో, జెన్ కో డైరెక్టర్లు కూడా ఉన్నారు. ఖాళీ అవుతున్న స్థానాల్లో కొత్త వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఉద్యోగాలు భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ మేరకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశా లుసైతం జారీ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉ త్తర్వులతో మునిసిపల్ శాఖ వెంటనే చర్యలను ప్రారంభించింది. తమ శాఖలో కాంట్రాక్టు పద్ధతిపై కొనసాగుతున్న 177 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ గురువారం ఉత్తర్వు లు జారీ చేశారు. వీరిని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం 6,729 మందిని తొలగించిన నేపథ్యంలో గ్రూప్-1 నుంచి గ్రూప్-4 స్థాయిలో కొత్త నోటిఫికేషన్ల ద్వారా భర్తీకి అవకాశాలు న్నాయని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు.. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల పెద్దెత్తున ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.

## తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చిన కేంద్రం


**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో జాతీయ హోదా సాధ్యం కాదని జల్శక్తి శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపినట్లు లోక్సభకు కేంద్రం వెల్లడించింది. 2024 డిసెంబర్లోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు



తెలిపింది. ఈ మేరకు ఎంపీ చామల కిరణ్కుమారెడ్డి అడిగిన ప్రశ్నకు జలశ్శక్తిశాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.

## కునాల్ కమ్రాకు మధ్యంతర బెయిల్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

చెన్నై : ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు మద్రాస్ హైకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ జారీ చేసింది. అంతర్-రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతూ మద్రాస్ హైకోర్టును కమ్రా ఆశ్రయించారు. జస్టిస్ సుందర్ మోహన్ ధర్మాసనం ఎదుట అత్యవసర విచారణ కోరుతూ కమ్రా తరపున న్యాయవాది వి సురేష్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం రాత్రి ఇ-ఫైలింగ్ ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ చేపట్టిన కోర్టు ఏప్రిల్ 7వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ జారీ చేసింది. ఈ కేసు రాజకీయ ప్రేరేపితమని, భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునే యత్నమని ఆయన పేర్కొన్నారు. తాను నిర్దోషినని, ఒక కళాకారుడిని వేధించడం, అడ్డుకోవడం లక్ష్యంగా పనికిరాని ఫిర్యాదుతో కేసులో ఇరికించారని కమ్రా పిటిషన్‌లో పేర్కొన్నారు. తన భద్రత, రానున్న ప్రభుత్వ సెలవుల ఆందోళనల దృష్ట్యా అంతర్‌రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతున్నట్లు తెలిపారు. ముంబయిలో పుట్టిపెరిగినప్పటికీ భద్రత కోసం 2021లో తన నివాసాన్ని తమిళనాడు విల్లుపురానికి మార్చుకున్నట్లు తెలిపారు. 'నయాభారత్ ' అనే తన తాజా షోలో ఎవరినీ ముఖ్యంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే పేరును పేర్కొనలేదని కోర్టుకు తెలిపారు. ఇప్పటికీ తనకు బెదిరింపులు వస్తున్నాయని అన్నారు. అంధేరీ తూర్పు ఎమ్మెల్యే ముర్జీ కాజీ పటేల్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు ముంబయిలోని ఖార్ పోలీస్ స్టేషన్‌లో తనపై కేసు నమోదైందని పేర్కొన్నారు. ఈ కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందే వరకు తనకు అంతర్ రాష్ట్ర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

# ప్రవీణ్ పగడాల కుటుంబానికి మేము అండగా ఉంటాం

## వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా పీటర్ నాయక్ లకావత్







నివాస్ న్యూస్ ప్రతినిధి

వివరాల్లోకి వెళ్ళితే ఈ నెల 25వ తేదీన రాజమండ్రిలో హత్యకు గురైన ప్రముఖ క్రైస్తవ భోదకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల గురించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సామాజిక న్యాయం కోసం పాటుపడిన ప్రవీణ్ పగడాల హత్యపై వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటన వెనుక ఎవరైతే ఉన్నారో వారిని కఠినంగా శిక్షించాలని, మానవ హక్కులను ఉ ల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టరాదని కమిషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డా. పీటర్ నాయక్ లకావత్ స్పష్టం చేశారు. "ప్రవీణ్ పగడాల కుటుంబానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. న్యాయం జరిగే వరకు మేము వారితో ఉంటాం. ఈ హత్యపై సమగ్ర దర్యాప్తు జరిపి, అసలు దోషులను శిక్షించాల్సిందే. ఎవరైనా కావాలని ఆయనను హత్య చేసి ఉంటే, ఇది మానవ హక్కుల ఉల్లంఘనకే వస్తుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదంటే, నేరస్తులకు తగిన శిక్ష పడాల్సిందే," అని డా. పీటర్ నాయక్ లకావత్ అన్నారు.

కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవు – అందరూ సమానమే!

డా. పీటర్ నాయక్ లకావత్ మీడియాతో మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతం అనే భేదాలను పక్కనపెట్టి, మనిషిగా ప్రతి ఒక్కరు సమానమేనని స్పష్టం చేశారు. "న్యాయం అందరికీ ఒకటే. చట్టం ఎవరికి చుట్టం కాదు. ఎవరు తప్పు చేస్తే, వారు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే. సామాజిక న్యాయం కోసం పోరాడే గొంతులను అణచివేయాలనుకునే ఎవరైనా, చట్టం ఎదుట నిలబడాల్సిందే," అని ఆయన అన్నారు.

ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

ప్రవీణ్ పగడాల హత్యపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డా. పీటర్ నాయక్ లకావత్ డిమాండ్ చేశారు. "ప్రభుత్వాలు మౌనంగా ఉంటే, ఇది మరింత భయానక పరిస్థితులకు దారి తీస్తుంది. మానవ హక్కులు, న్యాయం, సమానత్వం కోసం మేము ఈ కేసును ఎప్పటికీ వదిలిపెట్టము," అని ఆయన హెచ్చరించారు.

ప్రజలందరూ న్యాయం కోసం గళమెత్తాలి!

కాని అవేశానికి గురికావడంగాని, రెచ్చగొట్టే విధంగా ఇతరులను దూశించడంలాంటివి చేయకుండా శాంతియుతంగా ఓర్పుతో తగిన న్యాయం వచ్చే వరకు ఓపిక పట్టాలని డా పీటర్ నాయక్ లకావత్ పేర్కొన్నారు. ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం జరిగే వరకు, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని డా. పీటర్ నాయక్ లకావత్ పిలుపునిచ్చారు. "నిర్భయంగా సత్యం కోసం పోరాడే గొంతులు ఎప్పుడూ నశించవు. న్యాయం కోసం ఈ పోరాటం ఆగదు!" అని ఆయన స్పష్టం చేశారు.

# మాగనూర్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యేనే

నివాస్ న్యూస్ ప్రతినిధి



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం గత ప్రభుత్వ హాయంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినా వంట ఏజెన్సీని రద్దు చేయలేదు.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కాగితాలకే పరిమితం.. కాంగ్రెస్ పాలనలో పట్టాలెక్కిస్తున్నామన్న నేతలు.. మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. మాగనూర్ ఫుడ్ పాయిజన్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అని, గత ప్రభుత్వ హయాంలోనే ఫుడ్ పాయిజనింగ్ జరిగినా అప్పుడే వంట కాంట్రాక్ట్ వ్యక్తులపై చర్యలు తీసుకోలేదని, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అప్పుడే సదరు కాంట్రాక్టర్ ను తొలగించాలని నిరసన తెలిపినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ పునరావృతం అయ్యేది కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆగమేఘాల మీద స్పందించి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి సరైన చికిత్స అందించారని, ఈ ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే గత 20 ఏళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగనందునే... స్థానికుడైన వాకిటి శ్రీహరిని ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని అన్నారు. గతంలో అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందని, వారి హయాంలో ఎందుకు సంగంబండ బండరాయి పగలగొట్టలేదని, వంద పడకల ఆసుపత్రి ఎందుకు నిర్మించలేదని, మక్తల్ లో కోర్టు ఎందుకు ప్రారంభం కాలేకపోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాగితాలకే పరిమితమైన అభివృద్ధిని తాము పట్టాలెక్కిస్తున్నామని, గత ప్రభుత్వంలో చేసినట్టుగా కేవలం శంకుస్థాపనకే పరిమితం కాబోమని, అన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా వారికి నర్వలో జూనియర్ కాలేజ్ ప్రారంభించాలని ఎందుకు అనిపించలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్వ జూనియర్ కాలేజీ అనుమతులు వచ్చి త్వరలో ప్రారంభం కానుందాని తెలిపారు. డయాలసిస్ సెంటర్ సైతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అందుబాటులోకి వచ్చినా.. మక్తల్ లో మాత్రం ఏర్పాటు కాలేదని, కాంగ్రెస్ పాలనలోనే మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకున్నామని, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటులో జాప్యం జరిగిందని కేవలం 15 రోజుల్లో అన్ని పూర్తి చేసి డయాలసిస్ సెంటర్ సేవలను మక్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఇక మాగనూరు మండలం అచ్చంపేట, కృష్ణ మండలం గురజాల్ ఇలాంటి ఎన్నో గ్రామాలకు గత 20 ఏళ్లలో కనీసం బీటీ రోడ్లు వేయలేకపోయారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు అనుమతులు వచ్చి వారికి రవాణా సౌకర్యం సాలభ్యం గా మారుతోందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు దిశగా మంత్రి జూపల్లిని తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. త్వరలోనే అన్ని మండలాలకు సబ్ స్టేషన్లు మంజూరు కానున్నాయని, ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న నారాయణపేటకు రహదారి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కేవలం పద్నాలుగు నెలల్లోనే మూడు కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని, ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ మేరకు నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి విషయంలో సహకరించాలని, కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని ఎమ్మెల్యే స్వీకరిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎవరైనా అవాకులు చవాకులు పేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, చిన్న నర్సిములు, మందుల నరేందర్, వాకిటి శ్యామ్, రవికుమార్, అశోక్ గౌడ్, శేఖర్ , బహదూర్, రాములు,ఆనంద్, రాము ,రత్న కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ జయంతుల పోస్టర్ ఆవిష్కరణ : జిల్లా కలెక్టర్ ముజామీల్ ఖాన్

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 12 ,14న రాష్ట్రవ్యాప్తంగా మహాపురుషుల పూలే అంబేద్కర్ జయంతులను జయప్రదం చేయండి ,పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ,తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ పోస్టర్ ఆవిష్కరించినారు , వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు జిల్లాలలో మహాపురుషుల జయంతులను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాం కాబట్టి కలెక్టర్ ఈ పోస్టర్లను ఆవిష్కరించినారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామాన మహాపురుషుల జయంతులను నిర్వహించాలని కోరినారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ,మరియు సోషల్ వెల్ఫేర్ డిడి కాస్తాల సత్యనారాయణ ,లతో కలిసి



పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు దామళ్ల సత్యం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దీపకంతో ఉజ్వల భవిష్యత్తు

- ఆశ్రమాల్లో సత్ఫలితాలనిస్తున్న పుస్తకాలు
- ఇంగ్లీష్, గణితంపై పట్టు సాధిస్తున్న గిరి బిడ్డలు
- ప్రాథమిక విద్యపై ఐటీడీఏ పీవో రాహుల్ మార్క్






నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ ఐఏఎస్ ముందుచూపుతో ప్రవేశపెట్టిన "ఉద్దీపకం" వర్క్ బుక్స్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో, గిరి బిడ్డలు విద్యాపరంగా ఇబ్బంది పడకుండా పునాది స్థాయిలో బలమైన ప్రాథమిక విద్యను అందించాలనే సంకల్పంతో భద్రాచలం ఐటీడీఏ ఈ వర్క్ బుక్స్‌ను రూపొందించింది.

బొమ్మలతో ఆకర్షణీయంగా

3, 4, 5 తరగతుల గిరిజన విద్యార్థుల కోసం నిష్ణాతులైన ఉపాధ్యాయుల సహకారంతో గణితం, ఇంగ్లీష్ పాఠ్యాంశాలపై ప్రత్యేకంగా రూపుదిద్దిన ఈ పుస్తకాలు, విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ప్రత్యేకించి, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు వంటి గణితపరమైన అంశాలను అవలీలగా నేర్చుకునేలా తయారు చేయడం, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బొమ్మలతో ఆకర్షణీయంగా ముద్రించడం విశేషం.

విద్యా ప్రమాణాల్లో మార్పు

ప్రభుత్వ పాఠశాలల్లో ఐదవ తరగతి విద్యార్థులు రెండవ తరగతి స్థాయిలో కూడా చదవలేకపోతున్న దుస్థితిని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 2018 నుంచి విద్యా ప్రమాణాలు క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ప్రారంభమైన "ఉద్దీపకం" పుస్తకాలు, విద్యార్థులకు ప్రాథమిక విద్యలో గట్టి పునాది వేస్తున్నాయి ఈ నూతన విధానంతో గిరిజన విద్యార్థులు ఇంగ్లీష్, గణితంపై పట్టు సాధిస్తూ ఉన్నత విద్యకు సరైన మార్గం ఏర్పడేలా అవుతోంది. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ తీసుకుంటున్న ఈ విద్యా సంస్కరణలను పలువురు హర్షిస్తూ అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## ఆరేపల్లి వనిత రమేష్ కుమారుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ పెనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ గణిపాక విజయ్ కుమార్ జర్నలిస్ట్ లావుడియా రాజు నాయక్.





హనుమకొండ జిల్లా మార్చి 28 నివాస్ న్యూస్ ప్రతినిధి

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో ఆరేపల్లి వనిత రమేష్ కుమారుడు వేదాన్ష్ నందన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మాజీ డైరెక్టర్ ఎనుమాముల మార్కెట్ గణిపాక విజయ్ కుమార్ ట్రైబల్ జర్నలిస్టు వర్కింగ్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా రాజు నాయక్ సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రావణ్ కుమార్ భూక్య మోహన్ నాయక్ భూక్య బిల్డర్ రాజు నాయక్ బోడ రాజేందర్ లకావత్ సుమన్ నాయక్ యూత్ అధ్యక్షుడు శివ కుమార్ బిట్టు బిక్షపతి ప్రశాంత్ రవి రాజు జీవన్ తిరుపతి మొదలైన వారు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు

# ప్రకృతి వ్యవసాయం తో అధిక దిగుబడులు

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## రైతులకు ఎమ్మెల్యేచే వ్యవసాయ పనిముట్లు పంపిణీ

నివాస్ న్యూస్ ప్రతినిధి



సత్యవేడు రసాయన రహిత ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నాగలాపురం ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, వాటి అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది సమావేశమై ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలపై ప్రణాళికలు రూపొందించడంతో తో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమికి, రైతులు, వినియోగదారునికి మేలు జరుగుతుందన్నారు. అలాగే నాణ్యమైన, ఆరోగ్యవంతమైన పంటను పొందవచ్చని, పంట పండించే ఖర్చు కూడా బాగా తగ్గుతుందని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం రైతులకు వ్యవసాయ పనిముట్లు ను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలసిన ఎమ్మెల్యే జారే..

అశ్వారావుపేట :నివాస్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపరచడం కొరకు ఐదు మండలాలను కలిపి నియోజకవర్గ పరిధిలో డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ప్రస్తుతమున్న అశ్వారావుపేట దమ్మపేట మండలాల సీఐ కార్యాలయాన్ని అలానే కొనసాగించాలని, నూతనంగా చంద్రుగొండ ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలో మరో సీఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ముఖ్యమంత్రి గారికి వినతిపత్రం అందించిన గౌరవ శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో భూర్గంపాడు, భద్రాచలం ఎమ్మెల్యే లు పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్రావులు ఉన్నారు.



# దర్గను దర్శించుకోవడం అదృష్టం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మదనాపురం మండలం గోపన్ పెట్ మహబూబ్ సుహని బండలయ్య ఉర్సు లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ డా"వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రజలకు అందజేస్తామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్ల, తులసీ రాజ్, నల్గొండ శ్రీనివాస్, చెన్నయ్య సాగర్, గంగాధర్ గౌడ్,గణేష్, బషీర్ , జహంగీర్,ఖాజా తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణా రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున మెండు రాజమల్లుకు సన్మానం





నివాస్ న్యూస్ కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ నూతనంగా స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మెండు రాజమల్లు ను శుక్రవారం సన్మానించారు. గతంలో బీద కుటుంబం నుండి వచ్చిన మెండు రాజమల్లు న్యాయవాది గుమస్తాగా ప్రముఖ సీనియర్ న్యాయవాది సానికొమ్ము కాసిరెడ్డి వద్ద చేరారు.తదుపరి న్యాయవాదిగా నోటరీగా టిఎస్ ఆర్ టి సి జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ గా జిల్లా కోర్టులలో పనిచేశారు.మెండు రాజమల్లు మరియు సంఘ సభ్యులు కలిసి పాశికంటి లిఖిత రాష్ట్ర స్తాయి అథ్లెటిక్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ మరియు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొండ సర్వేశ్వరరావు, అనంతుల లక్ష్మీనారాయణ అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి దూలం నటరాజ్,కోశాధికారి పుట్ట లింగమూర్తి,సబ్ ఇంజినీర్ ట్రాన్స్కో పాశికంటి లిఖిత తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్‌లో విషాదం -ముగ్గురు పిల్లలు మృతి





అమీన్ పూర్: మార్చి 28 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలొ గురువారం అర్ధరాత్రి ఒకే కుటుంబంలో ముగ్గురు పిల్లలు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. విష ఆహారం తిన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంగారెడ్డి జిల్లా, అమీన్ పూర్ మున్సిపాలిటీ, రాఘవేంద్రనగర్ కాలనీ లొ గురువారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది. విష ఆహారం తిని ముగ్గురు పిల్లలు మృతి చెందినట్లు తెలిసింది. రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, మెడకపల్లి గ్రామానికి చెందిన అవురిజింతల చెన్నయ్య కుటుంబం రాఘవేంద్రనగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు.చెన్నయ్య, రజిత అలియాస్ లావణ్య (తల్లి)సాయిక్రిష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)గురువారం రాత్రి 9 గంటలకు రజిత, పిల్లలు పెరుగన్నం తిన్నారు. చెన్నయ్య అన్నం, పప్పు మాత్రమే తిన్నారు. తర్వాత చెన్నయ్య చందానగర్‌కు నీటి సరఫరా కోసం వెళ్లి రాత్రి 11 గంటలకు తిరిగి వచ్చారు. అప్పటికే పిల్లలు నిద్రపోతున్నారు. రాత్రి 3 గంటలకు రజితకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో చెన్నయ్య ఆమెను బీరంగూడలోని పనేసియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉ ంది. ఇంట్లో నిద్రిస్తున్న ముగ్గురు పిల్లలు మృతి చెంది ఉన్నారు. పిల్లల మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దల సమక్షంలో ఇద్దరమ్మాయిలను పెళ్లి చేసుకున్న యువకుడు

## నువ్వు తోపు భయ్యా



కొమురం భీం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 28

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో జరి గిన పెళ్లి ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. సూర్యదే వ్ అనే యువకుడు.. లాల్ దేవీ, జల్కర్ దేవీలను ప్రేమించాడు. ఇద్దరు అమ్మాయిలు కూడా సూర్యదేవ్ ను మనసారా ప్రేమించారు. ముగ్గురు కలిసి ఉండేందుకు తమకు అభ్యంతరం లేదని కూడా వాళ్లు ముందే మాట్లాడు కున్నారు.ఈ క్రమంలో మొ దట పెద్ద వాళ్ల అంగీకరించ కున్న.. ఆతర్వాత వీళ్ల ప్రేమను చూసి, అర్థం చేసు కుంటా మన్న మాటల్ని విని పెద్దలు వీళ్ల పెళ్లిళ్లకు అంగీకరించారు. ఈక్రమంలో యువకుడు.. ఇద్దరమ్మాయిలతో ఒకేసారి పెళ్లిని చేసుకున్నాడు. లాల్ దేవీ, జల్కర్ దేవీలతో పెళ్లి పత్రిక కూడా కొట్టించాడు. అంతే కాకుండా.. అందరి ముందు.. పెళ్లి మండపం లో.. ఇద్దరమ్మాయిలతో పెళ్లివేడుక గ్రాండ్ గా జరిగింది. వీళ్ల పెళ్లికి గ్రామస్థులంతా తరలివచ్చారు. అందరి ముందు సప్తపది ఏడడుగులు వేసి.. మూడు మూళ్లు ఇద్దరి మెడలో వేర్వేరుగా కట్టాడు.ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. దీన్ని చూసిన నెటిజన్లు నువ్వు గ్రేట్ భయ్యా.. అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒక పెళ్లికే నానా తంటాలు పడుతున్న ఈ రోజుల్లో నువ్వు ఒకేసారి రెండు పెళ్లిళ్ల చేసుకున్నా వ్ నువ్వు తోపు భయ్యా.. అంటూ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు.

# లైంగికదాడి కేసులో దోషిగా పాస్టర్ బాజిందర్ సింగ్



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : పంజాబ్ కు చెందిన సెల్ఫ్ స్టైల్డ్ క్రిస్టియన్ పాస్టర్ బాజిందర్ సింగ్ లైంగికదాడి కేసులో దోషిగా తేలాడు. 'యేసు యేసు ప్రాఫెట్' గా సింగ్ పాపులర్ అయ్యాడు. బాజిందర్ సింగ్ తనపై లైంగికదాడికి పాల్పడినట్లు 2018లో పంజాబ్‌లోని జిరాక్‌పూర్‌కు చెందిన ఓ మహిళ ఆరోపించింది. విదేశాలకు తీసుకెళ్తానని మాయమాటలు చెప్పి బాజిందర్ తనను శారీరకంగా వాడుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు మొత్తం ఏడుగురిపై ఈ కేసులో అభియోగాలు నమోదయ్యాయి. ఇవాళ ఈ కేసు విచారణ జరిపిన ట్రయల్ కోర్టు బాజిందర్ సింగ్‌ను దోషిగా తేల్చింది. కేసులో అభియోగాలు మోస్తున్న మిగతా ఆరుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. బాజిందర్ సింగ్‌కు ఏప్రిల్ 1న శిక్ష ఖరారు చేయనున్నట్లు తెలిపింది.

# భూకంపం తీవ్రతకు కుప్ప కూలిన వెయ్యి పడకల ఆస్పత్రి..



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్ : భారీ భూకంపం మయన్మార్, థాయ్ లాండ్ లను వణికించింది. భూకంప తీవ్రతకు ఎన్నో భవంతులు కుప్పకూలిపోయాయి. శిథిలాల కింద ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో అంచనా వేయలేని పరిస్థితి ఉంది. మరోవైపు మయన్మార్ రాజధాని నేపిడాలో వెయ్యి పడకల ఆస్పత్రి కుప్పకూలింది. ఎక్కువ ప్రాణ నష్టం, అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉంటారని భావిస్తున్నారు. ఈ ఆస్పత్రిని కొత్తగా నిర్మించారు. ఇంకా పేరు కూడా పెట్టలేదు. ఆసుపత్రి శిథిలాల్లో తమ ఆత్మీయుల కోసం ఎంతో మంది గాలిస్తున్నారు. ఈ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. థాయ్ లాండ్, మయన్మార్ తో పాటు ఇండియా, చైనా, బంగ్లాదేశ్, వియత్నాం సహా పలు తూర్పు ఆసియా దేశాల్లో ప్రకంపనలు వచ్చాయి. 7.7, 6.4, 4.9 తీవ్రతతో మూడు భూకంపాలు వచ్చాయి. మయన్మార్ లోని మాండలేలో మసీదు కూలి దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. టవుంగూలో పునరావాస కేంద్రం కుప్పకూలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. రెండు దేశాల్లో సహాయక కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగి ఉంటుందనిఅంచనా వేస్తున్నారు.శిథిలాలుతొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి.

# రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

హైదరాబాద్ ఖమ్మం– వరంగల్ జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి తీవ్రమైన గాయాలతో మృతి చెందిన ఉన్న ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జాతీయ రహదారి పున్నేల్ క్రాస్ సమీపంలో ఏకశిలాస్కూల్ దగ్గరలో రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంపడిఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మృతదేహన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు.మృతుడి ఒంటిపైన సిమెంట్ రంగు ప్యాంట్, లేత నీలిరంగు, మెరూన్ రంగు ఫుల్ హ్యాండ్స్ షర్టు ధరించి ఉన్నట్లుగా తెలిపారు.

# 75 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 28



గాజువాక నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ప్రాంతం అభివృద్ధి తోరణాలతో కళకళలాడుతూ పులకించాలని,అప్పుడే నియోజకవర్గం ప్రజలందరూ నాపై పెట్టుకున్న నమ్మకానికి తగిన విధంగా న్యాయం చేకూర్చడం జరుగుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,ఉన్నత విద్యావంతులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)75వ వార్డు పరిధిలో ఉన్న పలు ప్రాంతాల్లో ఎనభై ఆరు లక్షల రూపాయల నిధులతో వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణారెడ్డి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలకు కొబ్బరికాయలు కొట్టి..శంకుస్థాపనలు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది,ఈ మహత్తరమైన అభివృద్ధి వేడుకకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హాజరై వార్డు పరిధిలో ఉన్న కండిపిల్లి వీధి,గొడ్డువాని పాలెం ప్రాంతాల్లో ఇరవై లక్షల రూపాయల నిధుల వ్యయంతో సీసీ రోడ్లు,డ్రైనేజీలకు,దుర్గవాని పాలెం గ్రామంలో ఇరవై లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు,డ్రైనేజీ లకు,పల్లి వీధిలో ఇరవై లక్షల రూపాయల వ్యయంతో సీసీ ఫ్లోరింగ్,డ్రైనేజీ లకు,నెల్లిముక్కు గ్రామంలో పదిహేను లక్షల రూపాయల నిధులతో సీసీ కల్వర్టు లకు,దాసరి వీధిలో పదకొండు లక్షల రూపాయల వ్యయంతో కాలువ, ప్రహారీ గోడ నిర్మాణాలకు, కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు,అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రతీ ప్రాంతం అభివృద్ధి శోభతో పులకించి పోవాలన్న సంకల్పంతో,"విజనరీ నేత"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందడుగు వేయడం జరుగుతుందని,అంతేకాకుండా మన నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ప్రాంతంలోనూ"ఇది లేదు"అన్నట్టుగా ముందుకు సాగాలన్నదే లక్ష్యంగా చేసుకుని అడుగులు ముందుకు వేయడం జరుగుతుందని స్థానికులు,పార్టీ శ్రేణుల కేరింతలు,హర్షధ్వానాల మధ్య సగౌరవంగా తెలియజేశారు,వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ అభివృద్ధి వేడుకలో జీవీఎంసీ 64వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీలో జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద రెడ్డి,విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ ఉపాధ్యక్షులు,ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసితుల సంఘం సీనియర్ నాయకులు పులి వెంకటరమణారెడ్డి,యువనేత,ఉన్నత విద్యావేత్త,వార్డు టీడీపీ ఇంఛార్జ్ పులి సురేష్ రెడ్డి(బాబీ),బసా అప్పలరెడ్డి, పిట్ట కుంఛారావు,ముద్దుర్తి శ్రీరామమూర్తి,స్టీల్ హెచ్ఎంఎస్ అధ్యక్షులు దొమ్మేటి అప్పారావు,జనసేన జిల్లా సీనియర్ నాయకులు కోన చిన్న అప్పారావు,బీజేపీ పెదగంట్యాడ మండల అధ్యక్షులు కిలాని మునలయ్య, దాసరి జ్యోతిరెడ్డి,శ్రీమునిరి శ్రీనివాసరావు, వెంపాడ రెడ్డి,పాల అప్పారావు,చుక్క వీరుబాబు,టీడీపీ యువత జిల్లా ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటి రాజు,వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు,దొమ్మేటి పెరుమాళ్ళు,పార్టీ సీనియర్ నాయకులు ములకలపల్లి పెంటయ్య,పులి శ్రీరామ రెడ్డి,జీరు అప్పలస్వామి, పులి అప్పారావు,నీలాపు అప్పలరెడ్డి,పెద్దాడ సోమునాయుడు, టేకేటి అప్పారావు,పులి చిన పెంటయ్య రెడ్డి,నీలాపు దుర్గా రెడ్డి,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు డిక్కీలో తరలిస్తున్న మహిళ మృత దేహం?

నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ మార్చి 28



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివారులో శుక్రవారం మధ్యాహ్నం దారుణ సంఘటన చోటుచేసుకుంది ఓ మహిళను హత్య చేసి మృతదేహాన్ని కారులో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రూరల్ పరిధికి చెందిన కమల (50 )ను గుర్తు తెలియని వ్యక్తులు ఎక్కడో హత్య చేశారు. అనంతరం ఆమె డెడ్ బాడీని ఓ కారు వెనుక డిక్కిలో వేసుకొని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు నుండి వెళ్తుం డగా రూరల్ పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. అయితే కారులో ఉన్న వ్యక్తులు పరారైనట్లు తెలిసింది. మహిళను ఎందుకు హత్య చేయాల్సి వచ్చింది, కారణాలు ఏమిటి అని ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తు న్నారు. మహిళ డెడ్ బాడీని తరలిస్తున్న కారును పోలీసులు సీజ్ చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మహిళా మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనేత కుంజా సూర్య

మంగపేట మండలం నివాస్ న్యూస్ మార్చి 28



శుక్రవారంరోజు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు మంగపేట మండల కేంద్రం లో మసీదు నందు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో .పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ / యువ నాయకుడు కుంజా సూర్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్, లేదా రామాధాన్ ఇస్లామీయా చంద్రమాస పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ముల్ ఫిత్రా ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రాజకాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు , అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు మైనార్టీ సోదరులు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో బాలుడి దారుణ హత్య..



నివాస్ న్యూస్ ప్రతినిధి పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో దారుణం జరిగింది. 17 ఏండ్ల వయసున్న ఓ బాలుడిని అత్యంత దారుణంగా గొడ్డళ్లతో దాడి చేసి చంపారు. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ముప్పిరితోటకు చెందిన పురెళ్ల సాయికుమార్(17) తన స్నేహితులతో కలిసి గురువారం రాత్రి పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు అతనిపై గొడ్డళ్లతో దాడి చేసి చంపారు. అప్రమత్తమైన సాయికుమార్ కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. బాలుడి హత్యపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం డెడ్‌బాడీని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే సాయి కుమార్ ఓ అమ్మాయిని ప్రేమిస్తున్నట్లు తెలిసింది. ఆ అమ్మాయి కుటుంబ సభ్యులే తమ కుమారుడిని చంపారని సాయికుమార్ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దుండగుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

# ట్రాక్టర్ కింద పడి 18 నెలల బాలుడు మృతి

భద్రాద్రి కొత్తగూడెం: ఏడాదిన్నర వయసు కలిగిన ఓ పసికందు ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం బోయి తండాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు మండలం బోయ తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ శ్రీకాంత్– కళ్యాణి దంపతులు వ్యవసాయ పనులు చేస్తూ జీవితం సాగిస్తున్నారు. వాళ్లకు ఆర్యన్ అనే 18 నెల బాలుడు ఉన్నారు. వీరికి చెందిన ట్రాక్టర్‌ను సమీప బంధువు బానోతు వినోద్ బయట నుండి ఇంట్లో పెట్టే క్రమంలో ఏడాదిన్నర బాలుడు ఆడుకుంటూ ట్రాక్టర్ వెనకవైపు వచ్చాడు. అది గమనించని డ్రైవర్ వినోద్ వెనక్కి ట్రాక్టర్‌ను తీసుకురావడంతో బాలుడు తలకు తీవ్ర గాయం అయింది. తట్టుకోలేనంత బాధతో ఆ బాలుడు ఒక్కసారిగా ఏడ్చాడు. అది విన్న తల్లిదండ్రులు ఒక్కసారిగా వచ్చి బాలుడిని తీసుకొని ఇల్లెందు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.

# ఇది పూజారి ఇచ్చిన రింగ్ కాదమ్మా! సీఎం చంద్రబాబు

## మద్రాస్ ఐఐటీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
## ఓ విద్యార్థిని అడిగిన ప్రశ్నకు ఆసక్తికర సమాధానం
## టెక్నాలజీ ఆవశ్యకతను వివరించిన ఏపీ ముఖ్యమంత్రి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్28**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ మద్రాస్ ఐఐటీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ విద్యార్థిని సృజన... సీఎం చంద్రబాబును ఓ ప్రశ్న అడిగింది.

తాను తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన అమ్మాయినని పరిచయం చేసుకున్న సృజన... ప్రతి ఇంట్లో టెక్నాలజీ డెవలప్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ ఏఐ, ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్) నేర్చుకోవాలి అన్నారు కదా... ఏఐ, తదితర టెక్నాలజీలను మరింత అభివృద్ధి పరిచేందుకు విద్యావ్యవస్థను ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నారు? అటువంటి విద్యా వ్యవస్థల్లో ఐఐటీలను ఎలా భాగస్వాములను చేస్తారు? అని ప్రశ్నించింది.

అందుకు చంద్రబాబు బదులిచ్చారు. నువ్వు ఎప్పుడు పుట్టావమ్మా అని అ అమ్మాయిని అడి. ఆ అమ్మాయి 1997లో సర్ అని వెల్లడించింది. అయితే నువ్వు పుట్టడానికి రెండేళ్ల ముందే సీఎంను అయ్యాను. నీది ఏ జిల్లా అని అడిగారు. కరీంనగర్ అని ఆ విద్యార్థిని వెల్లడించింది. అక్కడ్నించి చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. నువ్వు హైదరాబాద్ ను చూసి ఉంటావు. ఎంత డెవలప్ అయిందో తెలుసు కదా. ఎవరికైనా సరే ఆలోచనలు అనేవి ఉండాలి... వాటిని ఆచరణలో పెట్టాలి. భవిష్యత్ అంతా క్వాంటమ్ కంప్యూటింగ్ రంగానిదే. ఐటీ గురించి పెద్దగా ఎవరికీ తెలియని రోజుల్లో నేను ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ అంటే చాలామందికి తెలియదు.

ప్రస్తుతం భారతదేశంలో 68 శాతం మంది ఏఐని ఉపయోగిస్తున్నారు. అంతెందుకు... హైదరాబాద్ ను ఎవరు డెవలప్ చేశారు? అని గూగుల్ అంకుల్ ని అడగండి... ఏఐ సాయంతో సమాధానం వస్తుంది. చాలామంది తెలిసో, తెలియకో




ఏఐని వినియోగిస్తుంటారు. రియల్ డేటా ఉండాలే కానీ ఏదైనా సాధ్యమే.

ఇప్పుడన్నీ సెన్సార్ల సాయంతో అనేక పనులు చక్కబెడుతున్నాం. శరీరంలో గ్లూకోజ్ శాతం ఎంత ఉందో కూడా సెన్సార్లు చెప్పేస్తాయి. దాన్నిబట్టి మనం ఆహారం తీసుకుంటే సరిపోతుంది. నా చేతి వేలికి ఉన్న రింగ్ చూడండి... ఇది ఏ పూజారి ఇచ్చిన ఉంగరమో కాదు... ఏ మూఢ నమ్మకాలతో ధరించిన వస్తువో కాదు. ఇదొక మానిటరింగ్ డివైస్. ఉదయం లేవగానే నా శరీరం సంసిద్ధతను ఈ రింగ్ చెప్పేస్తుంది. స్లీప్ స్కోర్, హార్ట్ బీట్... ఇలా అనేక అంశాలను ఈ రింగ్ వెల్లడిస్తుంది. దాన్ని బట్టి నేను నడుచుకుంటాను" అని వివరించారు.

# మాజీ మంత్రి విడుదల రజని, ఆమె మరిది గోపిపై మరో ఫిర్యాదు



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 28**

ఇద్దరిపై జిల్లా ఎస్పీకి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఫిర్యాదు. 2022 ఏప్రిల్?లో విడుదల రజని అక్రమాలను ప్రశ్నిస్తే తన ఇంటిపై దాడి చేయించారని సుబ్రహ్మణ్యం ఆరోపణ.

# యూఏఈ జైలు నుండి 500 మంది భారతీయ ఖైదీల విడుదల

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 28**

రంజాన్ సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జావేద్ ఆల్ నాహ్యాన్ అక్కడి జైల్లోని ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేశారు. 1,295 మంది ఖైదీలను విడుదల చేయడంతో పాటు 1,518 మందికి క్షమాభిక్ష ప్రసా దించాలని నిర్ణయించు కున్నారు విడుదలైన వారిలో 500 మందికి పైగా భారతీయులు ఉన్నారు. ఈద్ కోసం దేశం.. ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఖైదీలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈద్ దృష్ట్యా, యుఎఇ జైళ్లలో ఉన్న ఖైదీలకు జీవితాన్ని గడపడానికి రెండవ అవకాశం ఇస్తోంది. దీనిని ఫిబ్రవరి చివరిలో ప్రకటించారు. ప్రధాన మంత్రి షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ ఖైదీలకు క్షమాభిక్ష ప్రకటించారు. జైలు నుండి విడుదల చేయాలని ఆదేశించిన వారిలో 500 మంది భారతీయ ఖైదీలు ఉండగా.. వారి కుటుం బాల్లో ఆనందం నిండు కుంది. యుఎఇ ఆదేశాన్ని అను సరించి, ఈ



సంవత్సరం ఈ భారతీయులు తమ కుటుంబాలతో ఈద్ జరుపుకోగలుగుతారు.

# భారత్‌లోనూ భూప్రకంపనలు భయంతో జనాల పరుగులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 28**

ప్రకృతి విలయాలు మిగిల్చే విషాదం అంతా ఇంతా కాదు. వీటి కారణంగా సొంత వాళ్లను కోల్పోయి రోడ్డున పడ్డ వారెందరో. ప్రాణ నష్టంతో పాటు భారీ స్థాయిలో ఆస్తి, ధన నష్టం కూడా వాటిల్లుతుంది. అందుకే భూకంపాలు, సునామీలు లాంటి ప్రకృతి విలయాల మాట ఎత్తితే సాధారణ ప్రజలతో పాటు ప్రభుత్వాలు కూడా భయపడతాయి. ఇప్పుడు ఒకేసారి ఐదారు దేశాల ప్రజల్ని భూకంపాలు వణికేలా చేస్తున్నాయి. భారత్‌తో పాటు మయన్మార్, థాయ్‌లాండ్, చైనా లాంటి దేశాల్లో వరుస భూకంపాలు భయపెడుతున్నాయి. మన దేశంలో మేఘాలయ, ఇంఫాల్‌లో ఒక్కసారిగా భూప్రకంపనలు రావడంతో జనాలు భయంతో రోడ్ల మీదకు పరుగులు తీశారు.

అన్ని సర్వీసులు బంద్

తొలుత మయన్మార్‌లో భూకంపం సంభవించింది. నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో వందల సంఖ్యలో భవనాలు కూలిపోయాయి. వాటి కింద వేలాది మంది చిక్కుకున్నారని సమాచారం. మండేల్‌లోని చారిత్రక అవా బ్రిడ్జి నేలమట్టమైంది. ఒక భవనంలోనైతే 43 మంది వరకు గల్లంతు అయినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత థాయ్‌లాండ్‌లో భూప్రకంపనలు మొదలయ్యాయి. దీంతో బ్యాంకాక్‌లోని భవనాలను ఖాళీ చేయిస్తున్నారు అధికారులు. అక్కడి ప్రధాని ఎమర్జెన్సీ ప్రకటించారు.




రైల్వేతో పాటు విమాన సర్వీసులను వెంటనే నిలిపివేశారు. ఈ భూప్రకంపనల ఎఫెక్ట్ కాస్తా ఇండియాకు పాకింది. మన దేశంలోని మణిపూర్, మేఘాలయలో భూమి కంపించడంతో వేలాది మంది ప్రజలు రోడ్ల మీదకు పరుగులు పెట్టారు. కోల్‌కతా, ఢిల్లీలోనూ భూమి కంపించింది. మేఘాలయలో భూకంప తీవ్రత 4.0గా నమోదైంది..

# ఇండియా రిచెస్ట్ స్కాలర్షిప్ సమ్మిట్ లో చంద్రబాబు నాయుడు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 28**

ఐఐటీ మద్రాస్ లో "ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించారు. ఐటీ రెవల్యూషన్, ఏఐ ఫ్యూచర్ గురించి తన విజన్ వివరించారు.

# కేజ్రీవాల్‌పై మరో కేసు నమోదు!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 28**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 2019లో దాఖలైన ఫిర్యాదు ప్రకారం, పెద్ద ఎత్తున హోర్డింగ్లు ఏర్పాటుకు ప్రజా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసు విచారణను ఏప్రిల్ 18న చేపట్టనుంది.

# ఉద్యోగులకు ఇన్సెంటివ్స్ పునరుద్ధరణ : మంత్రి సవిత



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి: లేపాక్షి ఉద్యోగులకు గతంలో నిలిపేసిన ఇన్సెంటివ్స్ పునరుద్ధరిస్తున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లేపాక్షి విక్రయశాల్లో ఉత్పత్తుల అమ్మకాలను పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటీవ్స్ ఇస్తుండటం ఆనవాయితీగా వస్తోందని, కరోనా పేరుతో గత ప్రభుత్వం వీటిని నిలిపివేసిందన్నారు. రాష్ట్రంతోపాటు దేశంలోని పలు నగరాల్లో 97 విక్రయశాలలు ఉన్నాయని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నెల వరకూ ఉత్పత్తుల అమ్మకాలతో రూ.5.50 కోట్లు మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి తెలిపారు.


# శివారు భూములకు సాగు నీరందించాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శివారు ప్రాంత భూములకు సాగునీరు అందడంలేదని, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సాగుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 4వ రోజైన శుక్రవారం అమలాపురం రూరల్ మండలంలోని వన్నె చింతలపూడి, తాండవపల్లి, పర్యటించారు. సాగునీరు అందక ఎండిపోతున్న వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలో ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సాగునీటి సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులను గుర్తించాలని, జిల్లాలో ఎక్కడా కూడా పంటలు ఎండిపోకుండా చూడాలని కోరారు. సైకిల్ యాత్ర జరుగుతున్న ప్రాంతానికి ఇరిగేషన్ ఎస్ఇ గోపీనాథ్ చేరుకొని సిపిఎం నేతలతో మాట్లాడారు. ప్రస్తుతం వంతుల వారీ విధానంలో పంటలకు సాగునీరు అందిస్తున్నామని ఎస్ఇ తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అమలాపురంలోని చంద్రబాబు కాలనీలో మహిళలు మాట్లాడుతూ తమ భూమిని కబ్జా చేశారంటూ సిపిఎం బృందం వద్ద వాపోయారు. కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన భూమికి నకిలీ పత్రాలు సృష్టించి భూస్వాములు కబ్జా చేశారని తెలిపారు. కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరుగలేదని వాపోయారు. అక్కడే ఉన్న ఆక్రమణదారుడు డేగల వీరబాబు సిపిఎం బృందంపైనా, మహిళలపైనా దాడికి యత్నించాడు. అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను వెంటనే ఆపాలని, లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించడంతో ఆక్రమణదారుడు అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మరోసారి నిర్మాణాలు మొదలుపెడితే తమ దృష్టికి తీసుకురావాలని మహిళలకు తెలిపారు. ఆక్రమణలపై పార్టీ పరంగా న్యాయస్థానంలో కూడా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టిడ్కో గృహాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శితోపాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గన్నారు.

# లంచం తీసుకుంటూ ఎ.సి.బి కి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కె.ఆనంద రావు కు చెందిన కారులో తనిఖీలు




**కాకినాడ నివాస్ న్యూస్ మార్చి 28**

లెక్కల్లో చూపని రూ. 7,87,000 నగదు, అతి ఖరీదైన 13 ఫుల్ బాటిళ్ల మద్యం స్వాధీనం.. ఎ.సి.బి డి.ఎస్.పి శ్రీ కిషోర్ కుమార్ గారి ఆధ్వర్యంలో జిల్లా రిజిస్ట్రార్ ఇంట్లో ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు..

# చింతలు తీర్చే అమ్మ.. చింతలూరు నూకాలమ్మ

## నెల రోజుల పాటు జరిగే తీర్ధ మహోత్సవం

### చంటిపిల్లల బాలారిష్ట సంరక్షణి
### చింతలూరు నూకాంబికా అమ్మణి
### తుళ్ళు బిళ్ల - వారపోతల స్వీకారిణి
### భక్తజనుల పాలిట అమృత వర్షిణి



అంబేద్కర్ కోనసీమ జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 28, చింతల తీర్చే అమ్మ.. చింతలూరు నూకాలమ్మగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రసిద్ధి చెందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకంబికా అమ్మవారి జాతర మహోత్సవం ఈనెల 28న అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే 29న తీర్థ మహోత్సవం, 30న ఉగాది ఉత్సవాలు ఈ ఆలయం వద్ద కన్నులపండువగా జరగనున్నాయి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్,డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ల ఆధ్వర్యంలో పలు సమీక్ష సమావేశాలు నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. చంటి పిల్లలకు వచ్చే పొంగు, ఆటలమ్మ వంటి వ్యాధులు దరిచేరకుండా ఈ అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం. అందుకనే ఈ అమ్మవారి దర్శనానికి చంటి పిల్లలతో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ఇక్కడకు తరలి వస్తారు.చంటి పిల్లలతో ఇంత అధిక సంఖ్యలో ఉత్సవాలకు రావడం గోదావరి జిల్లాలలోనే కాదు కోస్తా జిల్లాలలో ఎక్కడా మరో ఆలయం ఉండదనే చెప్పాలి.నెల రోజుల పాటు ఈ అమ్మవారి తీర్ధమహోత్సం జరుగుతుంది. అమ్మవారిని దర్శించుకుని కానుకలు మొక్కబడులు తీర్చుకోవడమే గాక వారపోత, తుళ్లిబిళ్ళ, కావిడి కోళ్లు, గండా దీపం వంటివి ఈ ఆలయంలో భక్తులు ప్రత్యేకంగా చేయడం ఎన్నో దశాబ్దాలుగా వస్తున్న ఆచారం.

రెండున్నర శతాబ్దాల ఆలయ చరిత్ర

నూకాంబికా అమ్మవారి ఆలయానికి రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. అసలు విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ నిర్మానానికే వినూత్న చరిత్ర ఉంది.పూర్వ కాలంలో ఆలయ నిర్మాణాన్ని తన మనోవాంఛ ప్రకారం అంటే అమ్మవారి విగ్రహాన్ని అరటి నారా ఊయలతో ఊపిన తర్వాత తన మూల విగ్రహం ఎక్కడ స్థిరంగా పడుతుందో ఆ స్థలంలో విగ్రహ ప్రతిష్ట తో పాటు ఆలయ నిర్మాణం జరిపించాల్సిందిగా అమ్మవారు ఆజ్ఞాపించినట్లు చరిత్ర చెబుతుంది. ఆ ప్రకారం పిఠాపురం మహారాజు వారి ఆర్థిక సహాయంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయ చరిత్రలో పేర్కొన్నారు. అలాగే ఈ అమ్మవారు చింతలూరు వంశపు వారి ఆడపడుచు గాను ఆ చింతలూరు ఇంటిపేరు ఆ గ్రామం పేరుగా రూపాంతరం చెందినట్లు కూడా తెలపబడుచున్నది. అందుకనే ప్రతి ఏటా వార్షిక జాతర మహోత్సవ సందర్భంగా పాల్గొన మాసం శుద్ధ విదియనాడు మధ్యాహ్నం శ్రీ అమ్మవారి బుట్ట గరగ ఎత్తు మహోత్సవం ప్రారంభమై 15 రోజులు పరిసర గ్రామాలలో సంచరించి పౌర్ణమి తిథి నాడు రాత్రి నుండి మోదుగు పూలతో అలంకరించి కొత్త పూల సంబరం, పాత పూల సంబరాలు రోజు విడిచి రోజు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను తొలుత చింతలూరు పూర్ణచంద్ర ప్రభాకర రావు ఇంటి వద్ద మోదుగు పూల గరగ నివాళులు తీసుకొనుట అలాగే ప్రధాన జాతరనాటి రాత్రి ప్రథమ మొక్కుబడి చింతలూరు సత్యనారాయణ (కరణం) ఇంటిలో కొలవడం ఆచారంగా వస్తుంది.

జాతర్లకే జాతర చింతలూరు నూకాలమ్మ జాతర


గ్రామదేవతలకు జాతర నిర్వహించడం మనకు తెలిసిందే.కానీ చింతలూరు నూకాలమ్మ జాతర అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుంటారు.తెల్లవార్లూ శరీరం గగుర్పాటు కల్పించే రీతిలో వేలాదిమంది భక్తులు సమక్షంలో, బాణాసంచా కాల్పులు, కళ్లు చెదిరే విద్యుత్ అలంకరణ మధ్య కొనసాగే ఈ జాతరను చూడడానికి రెండు కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదు. అంత రంగ రంగ వైభవంగా జాతర జరుగుతుంది. ఆ మన్నాడు తీర్థ మహోత్సవం కూడా మామూలుగా ఉండదు. పెద్ద ఎత్తున భక్తులు తీర్థ మహోత్సవంలో పాల్గొంటారు. ఇక ఉగాది ఉత్సవాలు ఇక్కడ చాలా ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ఎందుకంటే ఆ రోజున అందరూ ఉగాది వేడుకలు తమ ఇంటి వద్ద జరుపుకుంటారు. కాని చింతలూరు పరిసర ప్రాంతాల ప్రజలంతా ఈ ఆలయం వద్దే ఉగాది సందడి చేసుకుంటారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగ,వ్యాపార రీత్యా స్థిరపడిన వారంతా సంక్రాంతికి వచ్చినా రాకపోయినా ఈ ఉగాదినాడు కయచ్చితంగా వచ్చి బంధుమిత్రులు తో ఎంతో ఆనందంగా గడుపుతారు. అందుకనే ఈ ప్రాంతంలో ఉగాదికి అంత స్పెషల్ ఉంటుంది. ఆలమూరు మండలం తో పాటు మండపేట, కపిలేశ్వరపురం, రావులపాలెం, కడియం మండలాల ప్రజలు ఈ అమ్మవారిని ఆరాధ్య దైవంగా కొలుస్తూ వస్తున్నారు. ఇంటిల్లపాది ఈ అమ్మవారి దర్శనానికి తరలి వస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం రావులపాలెం, రామచంద్రపురం ఆర్టీసీ డిపోల వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు. ఆర్టీసీ బస్సులు అంతగా లేని రోజుల్లో ప్రైవేటు సిటీ బస్సులను ప్రత్యేకంగా ఏ ప్రాంతాలకు తిప్పేవారు. ఆ సిటీ బస్సులు కూడా లేని రోజుల్లో ఎడ్లబళ్లు, గుర్రం బండ్లు, రిక్షాలు, సైకిళ్లపై చింతలూరు అమ్మవారి ఆలయానికి తరలివచ్చేవారు.అలా వచ్చి ఇలా వెళ్లిపోకుండా ఇక్కడే వంట వార్పులతో రెండు మూడు రోజులు ఉండి వెళ్లేవారు.

చివరిగా ఈ అమ్మవారి మహత్యం ఏమిటంటే ఉత్సవాలు సందర్భంగా ఆలయానికి వచ్చే ఆదాయంలో చాలామంది కక్కుర్తి పడుతుంటారు. ఎన్నో దశాబ్దాల నుంచి చేతివాటం ప్రదర్శించే వారంతా గుడి చుట్టూనే తిరుగుతారు తప్ప ఎక్కడ ఎదుగూబొదుగు ఉండదు. ఇది అమ్మవారి శాపంగా పేర్కొంటారు. ఈ అమ్మవారి ఆలయ ఆదాయానికి గండి కొట్టే వారు ఎవరూ ఆర్థికంగానూ.. కుటుంబం పరంగాను బాగుపడిన దాఖలు లేవని స్థానికులు చెబుతారు.ఎవరో చెప్పడం కాదు అక్కడ అదే జరుగుతుందనడానికి నిదర్శనం ఎన్నో సంవత్సరాల నుంచి అమ్మవారికి వచ్చే ఆదాయాన్ని కాస్తాకూస్తో తిన్నవారు ఏళ్ల తరబడి ఆ ఆలయం వద్ద సంచరించడం మినహా తనకంటూ ఓ స్థాయి పొందలేకపోతున్నారు.ఇటువంటి అమ్మవారి శాపం అధికారులకు,ఉద్యోగులకు కూడా తగిలింది. కాని అమ్మవారు మాత్రం దినదినాభివృద్ధి చెందుతూ కోట్లాది రూపాయలతో ఆలయ అభివృద్ధి చెందడమే గాక లక్షాధిమంది భక్తుల ఆదరణ పొందగలుగుతున్నారు.

# సమగ్ర ఆరోగ్య సర్వేలో క్యాన్సర్ నివారణపై అవగాహన

## ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్.






క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 28. అంటువ్యాధులు కాని వ్యాధులు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ను గుర్తించే కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ పల్నాడు జిల్లా కోసూరు మండలం అనంతవరం లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ను పరిశీలించారు. నేషనల్ హెల్త్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలు సంయుక్తంగా 18 సంవత్సరములు నిండిన ప్రతి పౌరుడికి ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ, గుండె జబ్బులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాస కోశ వ్యాధులు, రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్లను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. ఎన్ సి డి సిడి 3.0 సమగ్ర ఆరోగ్య సర్వేలో భాగంగా అనంతవరం ఆరోగ్య కార్యకర్త పద్మావతి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు బ్రహ్మేశ్వరి, శ్యామల, భారతి వాళ్లు ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బిపి షుగర్ హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవనశైలిని అవలంబిస్తూ, పోషకాహారం తీసుకుంటూ, ప్రతిరోజు వ్యాయామము చేస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వీలైనంత ఎక్కువ కాలం తల్లి పాలిస్తూ క్యాన్సర్ ను నివారించవచ్చునని పేర్కొన్నారు. ధూమ పానం దరి చేరనీయకూడదని, గుట్కా, ఖైని, తంబాకు, పాన్ వంటివి నమలకూడదన్నారు. మద్యం సేవించరాదు అన్నారు. అసురక్షత లైంగిక విధానము మరియు బహుళ లైంగిక సంబంధాలకు దూరంగా ఉంటే క్యాన్సర్ ను నివారించవచ్చు తెలిపారు. ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్షా అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిస్తూ ప్రమాద కారకాలనుండి దూరంగా ఉంటూ క్యాన్సర్ వ్యాధి దరిచేరకుండా నివారించుకోవడంపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.

# ఏపి క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించడమే సిఎం చంద్రబాబు లక్ష్యం

## (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు





నివాస్ న్యూస్ ప్రతినిధి పెదకాకాని వాసిరెడ్డి వెంకటాద్రి అంతర్జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్" నేషనల్ ఆర్చరీ చాంపియన్షిప్" పోటీలను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ ఆథారిటీ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు, అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీత సంజీవ సింగ్ వివిఐటియూ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రారంభించారు. మార్చి 26 నుండి 29 వరకూ నాలుగు రోజుల పాటు వివిఐటి విశ్వవిద్యాలయం క్యాంపస్ నందు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు పాల్గొనేందుకు దేశంలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 900 మంది ఆర్చరీ క్రీడాకారులు, కోచ్లు హాజరయ్యారు. అండర్ 10, అండర్ 13, అండర్ 15 విభాగాలుగా నిర్వహించనున్న పోటీలలో తొలి రోజున 723 మంది పోటీదారులు పాల్గొన్నారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లడుతూ ఆర్చరీ క్రీడాకారులు అత్యున్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రఖ్యాతిని పెంచాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్చరీ క్రీడకు విశేష ఆదరణలభిస్తుందనీ ఆంధ్రప్రదేశ్ లో ఆర్చరీ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న చెరుకూరి లెనిన్ వోల్గా అసోసియేషన్ కృషి ప్రసంసనీయం అని అన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఏపి క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించడమే సిఎం చంద్రబాబు గారి లక్ష్యం అని తెలిపారు. అమరావతి వేదికగా స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటునట్లు వివరించారు. వివిఐటియూ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ నేషనల్ ఆర్చరీ చాంపియన్ షిప్ క్కు వివిఐటి యూనివర్శిటీ వేదిక కావడం సంతోషంగా ఉందనీ ఆర్చరీ వంటి క్రీడల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ ప్రిన్సిపల్ డా. వై.మల్లికార్జునరెడ్డి, ఏపి ఆర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెరకూరి సత్యం, వివిఐటియూ ఫిజికల్ డైరెక్టర్ డా. ఎన్. అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

## ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి ...దోషులను కఠినంగా శిక్షించాలి



రాజమహేంద్రవరం జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చ్:28,, దళిత క్రైస్తవులకు రక్షణ కల్పించాలి దళిత, క్రైస్తవ నాయకుల డిమాండ్ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా శుక్రవారం సాయంత్రం గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రముఖ ఎస్సీ నాయకుడు జంగం సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శనలో దళిత, క్రైస్తవ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని,దోషులను కఠినంగా శిక్షించాలని, దళితులకు, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని వారంతా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ప్రసంగాలు ఎంతో ఆలోచింప చేసేవిగా ఉండేవని,అలాంటి గొప్ప మేధావి,మంచి దైవ సేవకుడి మృతి బాధాకరమని అన్నారు.జంగం సుబ్బారావు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పాస్టర్ పి. ఎర్నెస్ట్ మోజెస్ మాట్లాడుతూ దైవ సేవకుడు ప్రవీణ్ పగడాల నిర్జీవుడవడం దురదృష్టకరమని,ఆయన మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దళిత క్రైస్తవ మైనారిటీలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.జువ్వల రాంబాబు,తాళ్ళూరి బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడారు.కొవ్వొత్తుల ర్యాలీలో దళిత క్రైస్తవ నాయకులు దారా ఏసురత్నం,అర్దాల కుమార్ బాబు,పాము బాబురావు, దువ్వాడ రాజా,మచ్చ శామ్యూల్ జాన్,సోమాబత్తుల విజయకుమార్, డాక్టర్ బి.కిరణ్ బాబు, సమతం గన్నెయ్య,ఆనంద్ కుమార్, ఉ సురుమర్తి రామారావు,డాక్టర్ విల్సన్,సి.పి.ఐ నగర కార్యదర్శికొండలరావు,ఎఐఎస్ఎఫ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్,ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.త్రిమూర్తులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శిపి.లావణ్య, నాగేశ్వరరావు,జంగం పృథ్వి, మోత నాగలక్ష్మి, పులిదిండి ఆనంద్ కుమార్, దొండపాటి క్రీస్ఫర్, భీరా విజయ్,

# ఆక్వాజోన్ గ్రామసభలు






ఐ పోలవరంనివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 28: జిల్లా కలెక్టరు,డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం వారి ఆదేశములను అనుసరించి అమలాపురం డివిజన్, ఐ.పోలవరం మండలంలో మార్చి 28 శుక్రవారం క్రింది తెలిపిన గ్రామాలలో సంభందిత గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఆక్వా జోన్ గ్రామ సభలులి నిర్వహించడం జరిగినవి.పశువులంక ,మురముళ్ళ,పాతఇంజరం , కొమ్మరగిరి గ్రామ సభలో నిర్వహించడం అయినది.ఈ గ్రామ సభలలకు అందరు మండల స్థాయి అధికారులు ఉప.తహాశీల్దారు,మత్స్యశాఖ అధికారి,గ్రామ స్థాయి అధికారులు గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ మత్స్యశాఖ సహాయకులు, గ్రామ సర్వే సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , సంబంధిత గ్రామ ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు , వార్డ్ మెంబర్లు, ఆక్వా రైతులు మరియు ఇతర గ్రామా ప్రజలు పాల్గొనుట జరిగినది. ఈ గ్రామ సభలలో శ్రీయుత జిల్లా కలెక్టరు, డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం వారి ఆదేశముల మేర జీవో నెంబర్ 16 లోని 20.04.2018 నిభందనల ప్రకారం అమలాపురం డివిజన్, కాట్రేనికోన మండలంలోని పశువులంక,మురముల్ల, పాతఇంజరం , కొమ్మరగిరి గ్రామంలో గ్రామ స్థాయి వి ఎల్ టి ద్వారా ఆక్వా జోనేషన్ రీ సర్వే చేయగా, గతంలో 2018 ,2023 లో ఆక్వా జోన్ గెజిట్ లో నమోదు కానీ చెరువుల యొక్క సర్వే నెంబర్లను వ్యవసాయానికి అనుకులంగా లేని, ఆక్వాచెరువులు తరవ్వుటకు అనుకులంగా వున్న భూముల వివరములను నమూనాలయందు పొందు పరచి, 7 రోజుల క్రితం గ్రామపంచాయితీ కార్యాలయం నోటీసు బోర్డు నందు ప్రసూరించడమైనది.వివరాలను ఆక్వా జోన్ పరిదిలోనికి తీసుకొని వచ్చుటకు ఈ గ్రామ సభల యందు చదవి వినిపించడమైనది. నమూనా- లోని వివరములను ఈ గ్రామ సభలలో ఆమోదించడమైయినదని ఒక ప్రకటనలో తెలిపారు.

# క్రోసూరు లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఐన 16 రోజులు సందర్భంగా ఘనంగా పూజలు..





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి . క్రోసూరు మండలం క్రోసూరు లోని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిగి 16 రోజులవుతుంది. 16 రోజుల పండుగ సందర్భంగా ఉదయాన్నే స్వామివారికి పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు ,నిర్వాహకులు తెలిపారు.ల అలాగే స్వామివారికి దగ్గరికి వచ్చే భక్తులకు పులిహార ,పొంగల్ ఏర్పాటు చేశామని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు . చుట్టుపక్కల నుంచి ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో సేవ చేసిన కొంత మంది భక్తులకు దుశ్శాలవతో ఘనంగా సత్కరించి బట్టలు పంపిణీ చేయటం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ కాంద్రు కాశీయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు సి కామేశ్వరరావు, కె.గురునాథరావు కృష్ణారావు మాస్టర్, కె. కొండలరావు వి. బాలకృష్ణ, ఎం. నాగేశ్వరావు ,ఎం రామాంజనేయులు, వి. రోశయ్య, కె .రామాంజనేయులు, పి శర్మ, ఆముదాల వెంకట్రావు, మరియు భక్తులు పాల్గొన్నారు.

# కాకానికి ప్రసన్నకి కృతజ్ఞతలు తెలిపిన శివుని నరసింహాలు రెడ్డి



కోవూరు. నివాస్ న్యూస్ ప్రతినిధిమార్చి 28 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం నాపై నమ్మకం ఉంచి కోవూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శివుని నరసింహులు రెడ్డి నియమించిన వైయస్సార్ జిల్లా జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డికి మాజీ మంత్రివర్యులు రాష్ట్ర నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కి కోవూరు మండల వైసీపీ నాయకులకి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటుపడతానని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని జగన్మోహన్ రెడ్డిని తిరిగి సీఎం చేసుకుందామని తెలియజేసిన వైస్ ఎంపీపీ, కోవూరు పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు శివుని నరసింహులు రెడ్డి మరియు కోవూరు గ్రామ ప్రజలు కోరారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే





కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవ మరియు శంకుస్థాపన కార్యక్రమాలు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నిర్వహించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కాట్రాయపాడు గ్రామపంచాయతీలో రూ.24 లక్షలు వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, బాడుగుడిపాడు గ్రామపంచాయతీలో రూ. 11 లక్షల 20 వేల వ్యయతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం బిల్డింగ్ కు ప్రారంభోత్సవం కార్యక్రమం చేశారు. అలాగే మనుబోలుపాడు గ్రామపంచాయతీలో రూ. 24 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, మారెళ్ళపాడు గ్రామ పంచాయతీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, దుండిగం గ్రామపంచాయతీలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, ఐతంపాడు పాతురులో రూ.5లక్షలు, ఐతంపాడు కొత్తూరులో రూ. 13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రంగసముద్రం గ్రామపంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, సిద్ధారెడ్డి పాలెంలో గ్రామ పంచాయతీలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, తిమ్మారెడ్డి పాలెం గ్రామ పంచాయతీలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. చెన్నూరు గ్రామపంచాయతీ లోని చెరువును గ్రామ కొలనుగా సుందరీకరణ చేయుటకు రూ.కోటి 75 లక్షల పనికి శంకుస్థాపన చేశారు. కట్టుబడిపాలెం గ్రామ పంచాయతీలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, చెన్నూరులో రూ.17.5 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ కు, రూ. 15.74 లక్షల వ్యయంతో నిర్మించిన పాల సీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు సాదరసత్కారాల మధ్య ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు సుభిక్షంగా ఉండాలని గ్రామాల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. వ్యాపారాలన్నీ దూరంగా పెట్టి సేవ చేయడానికి వచ్చాను అని తెలిపారు. మనకు నీరు సమృద్ధిగా రావడం కోసం ఆయకట్టు స్థిరీకరణ పై అసెంబ్లీలో మాట్లాడటం జరిగిందని తెలిపారు. డిఆర్, డియం ఛానల్ పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా, రెండు పంటలు పండించుకుంటూ సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మిస్తామని, సిసి రోడ్లు పూర్తయిన గ్రామాల్లో డ్రైనేజీలను నిర్మిస్తామని తెలిపారు.

ఇల్లు లేని పేదలు కాలనీల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కాలనీ ఇచ్చి తీరుతామని తెలిపారు. పెన్షన్ రాని వారికి త్వరలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు మే నెలలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టిడిపి అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రీన్, టిడిపి నాయకులు జలదంకి శ్రీహరి నాయుడు, కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## పాస్టర్ ప్రవీణ్ మృతి.. రోడ్డు ప్రమాదమా.. హత్యనా?

కడప : నివాస్ న్యూస్ ప్రతినిధి పాస్టర్ ప్రవీణ్ మృతి రోడ్డు ప్రమాదమా లేక హత్యనా? విచారణ చేపట్టి అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాత రిమ్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి ప్రాంతం హైవే రోడ్డు ప్రమాదంలో చనిపోయారని ఆ ప్రాంతపు పోలీసు వారు చెబుతున్నారు. ఇది రోడ్డు ప్రమాదం కాదు. హత్య జరిగింది అని అక్కడ చూసినవారు, అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా చూసినవారు ఇది ముమ్మాటికి హత్య అని అంటున్నారన్నారు. ఈ కేసులో పోలీసులు అన్ని కోణముల నుండి పూర్తిస్థాయిలో న్యాయ విచారణ చేయాలి. అనుమానితులను అదుపులోకి తీసుకోవాలి. పాస్టర్ ప్రవీణ్ కడప జిల్లా వాసి. వారి మరణం మాకు తీవ్రమైన బాధ కలిగించింది. మొదటగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాం ఆయన అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవుల పక్షాన మంచి పేరు సంపాదించుకొని అనేకమందికి సహాయం చేస్తూ ఉన్నత స్థాయికి ఎదిగిన పాస్టర్ ప్రవీణ్ మరణం మా హృదయాలను కలిసి వేసిందన్నారు. ఆయన మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు అన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన యోగా వెల్‌నెస్ సెంటర్లు ఎన్ని



నెల్లూరు. నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 28 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఆయుష్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ని యోగా వెల్‌నెస్ కేంద్రాలు కేటాయించారో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. లోక్ సభలో శుక్రవారం ఈ మేరకు ఈ అంశంపై ప్రశ్నించారు. 2014-15 నుంచి 2019-20 మధ్య రాష్ట్రానికి 50కి పైగా యోగా వెల్నెస్ సెంటర్లు ఆమోదించబడినది వాస్తవమేనా అని ఆరా తీశారు. అలాగే 2020-21 నుంచి 2024-25 మధ్య ఆమోదించబడిన యోగా వెల్నెస్ కేంద్రాల వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రతిపాదనల ప్రకారం 2014-15 నుంచి 2019-20 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేషనల్ ఆయుష్ మిషన్ కింద 13 యోగా వెల్నెస్ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదే విధంగా 2020-21 నుంచి 2024-25 మధ్య 45 యూనిట్ల యోగా వెల్నెస్ సెంటర్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినట్లు వివరించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం నివేదించిన ప్రకారం ఫిబ్రవరి 2025 నాటికి 13 యోగా వెల్నెస్ కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

## గ్రామదేవతమందాలమ్మను దర్శించుకున్న శ్రీనివాస్ బోగిరెడ్డి





నివాస్ న్యూస్ ప్రతినిధి పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 28: పె నుగొండ మండలం వడలి గ్రామదేవత మందాలమ్మను సినీ ఆర్టిస్ట్, కోర్టు చలన చిత్రంలో

జడ్జిగా నటించిన ప్రేక్షకుల మనస్సు దోచిన శ్రీనివాస్ బోగిరెడ్డి తన కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామస్థులు తన పట్ల చూపుతున్న ఆదరాభిమానాలు వెలకట్టలేని దన్నారు. సాయంత్రం పెనుగొండ మినర్వా థియేటర్లో తాను చిన్నతనంలో పెరిగిన వడలి గ్రామస్థులతో పాటు,


చదువుకున్న స్నేహితులతో కలిసి కోర్టు సినిమా వీక్షించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, స్నేహితులు బోగిరెడ్డి శ్రీనివాసు దంపతులను ఘనంగా సత్కరించారు.

## ఊపేయడానికి సిద్దమైన హాట్ బ్యూటీ!



అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. 'ఇస్మార్ట్ శంకర్' తో హాట్ బ్యూటీ గా వెలుగులోకి వచ్చిన నభా నటేష్ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. దీంతో నభా అవకాశాలకు దూరమైంది. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇన్ స్టాలో వెడెక్కించే ఫోటోలతో..భంగిమలతో అలరిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్యూటీ ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. అదీ బాలీవుడ్ లో ఆ ఛాన్స్ రావడం విశేషం. సన్ని డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్- పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు హిందీలోనే నిర్మిస్తున్నాయి. ఇందులో ఐటం పాటకు పలువురు భామల్ని పరిశీలించి చివరిగా నభా నటేష్ ని ఎంపిక చేసారు. ఈ పాట కోసం హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఓ భారీ సెట్ ని సిద్ధం చేసారు. నేటి నుంచే ఆ పాట చిత్రీ కరణ కూడా మొదలవుతుందని సమాచారం. ఇప్పటి వరకూ నభా నటేష్ ఐటం పాటల్లో నటించలేదు. తొలిసారి ఆ రకంగానూ అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. హీరోయిన్ అవకాశాలు లేని నేపథ్యం లో? మొదలైన ఈ కొత్త జర్నీతోనైనా బిజీ అవుతుందేమో చూడాలి. తెలుగులో చివరిగా డార్లింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా గత ఏడాది రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ కొత్త ప్రాజెక్ట్ దేనికి సైన్ చేయలేదు.

## ఐకాన్ స్టార్.. 22 ఏళ్ల బ్లాక్ బస్టర్ జర్నీ!




స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. 2003లో గంగోత్రితో అరంగేట్రం చేసిన బన్నీ, మొదటి సినిమా నుంచే తన ప్రత్యేకతను చాటాడు. తర్వాత వచ్చిన ఆర్య సినిమాతో యూత్ ఐకాన్‌గా నిలిచిన అతడు.. 'బన్నీ', 'దేశముదురు', 'పరుగు', 'ఆర్య 2' లాంటి హిట్ సినిమాలతో తన స్టైల్, డాన్స్, యాక్టింగ్‌కు మాస్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నాడు. బన్నీ ప్రయాణంలో వేదం, జులాయి, సరైనోడు, దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురములో' వంటి చిత్రాలు నటుడిగా అతన్ని మరో లెవెల్ కు తీసుకు వెళ్లాయి. ఇప్పుడైతే 'పుష్ప' సినిమా అతని కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చింది. దర్శకుడు సుకుమార్‌తో కలిసి చేసిన ఈ మాస్ యాక్షన్ డ్రామా రెండు భాగాలుగా తెరకెక్కింది. 'పుష్ప 2: ది రూల్' ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి బన్నీకి పాన్ ఇండియా స్టార్‌డమ్‌ను మరింత పక్కాగా తీసుకువచ్చి అంతే కాకుండా, ఈ సినిమాతో బన్నీ నేషనల్ అవార్డ్ గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా నిలిచాడు. ఇది అతని కెరీర్‌లోనే గోల్డెన్ మైలురాయి. పుష్ప 2 తర్వాత బన్నీ స్పీడ్ మోడ్‌లోకి వెళ్లాడు. ఇంతకాలం ఒకే ప్రాజెక్ట్‌పై ఫోకస్ చేసిన బన్నీ, ఇప్పుడు ఒకేసారి రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నాడు. అట్లీ దర్శకత్వంలో ఓ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్, త్రివిక్రమ్ డైరెక్షన్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా.. రెండూ పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ అవుతున్నాయి. రెండు సినిమాలను 2025లో బ్యాక్ టు బ్యాక్ సెట్స్‌పైకి తీసుకురావాలనే తపనతో బన్నీ ముందుకెళు తున్నాడు. ఫ్యాషన్, హ్యాండ్‌సమ్‌నెస్, స్టైల్.. ఇలా. బన్నీ యూత్‌లో మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌లోనూ మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. గత రెండు దశాబ్దాల్లో బన్నీ చేసిన ప్రయోగాలు, విజయాలు చూసిన అభిమానులకు ఇప్పుడు అతనిలో ఉన్న విజన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బన్నీ పాన్ ఇండియా స్టార్స్‌లో అత్యంత బిజీ హీరోగా ఉన్నాడు. 'పుష్ప' క్రేజ్‌ను నిలబెట్టుకోవడమే కాకుండా.. దాన్ని దాటిపోయే విధంగా ప్రాజెక్ట్స్ ప్లాన్ చేస్తున్నాడు. 22 సంవత్సరాల సినీ ప్రయాణంలో ఎన్నో రికార్డులను సాధించిన అల్లు అర్జున్.. మరో రెండు దశాబ్దాలు కూడా అగ్రస్థానంలోనే ఉంటాడని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. మరి అట్లీ, త్రివిక్రమ్ సినిమాలతో బన్నీ ఇంకెంత ఎత్తుకు చేరుకుంటాడో చూడాలి.


## మహేష్ ఫ్యాన్స్‌కి బిగ్ గుడ్ న్యూస్..!



అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ తర్వాత ఇటీవల రాజమౌళి దర్శకత్వంలో సినిమా షూటింగ్‌కి జాయిన్ అయ్యాడు. హైదరాబాద్‌లో ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసిన రాజమౌళి ఇటీవలే ఒడిశాలో రెండో షెడ్యూల్‌ను పూర్తి చేశాడు. మహేష్ బాబు నటిస్తున్న ఈ సినిమాను రాజమౌళి ఎప్పుడు విడుదల చేసేది క్లారిటీ లేదు. కానీ రాజమౌళి గత సినిమాలకు తీసుకున్న టైమ్‌ను చూస్తే మహేష్ బాబు సినిమాకు కూడా కనీసం రెండేళ్లు మేకింగ్‌కు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ గ్యాప్ లో మహేష్ బాబు పాత సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అంతే కాకుండా మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా : ది లయన్ కింగ్ సినిమాను ఆస్వాదిస్తున్నారు. మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ముఫాసా సినిమాకు తెలుగులో మహేష్ బాబు క్రేజ్ కారణంగా మంచి స్పందన దక్కింది. భారీ వసూళ్లు సాధించిన సినిమాగా ముఫాసా హాలీవుడ్ సినిమాల సరసన నిలిచింది. థియేట్రికల్ రిలీజ్‌లో హిట్ అయిన ముఫాసాను ఎప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ చేస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముఫాసా సినిమాను ఎట్టకేలకు ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.

# నివాస్ న్యూస్ సినిమా

## రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.